క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల: పట్టణంలోని భవన నిర్మాణ దినసరి కూలీల సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నట్లు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం అధ్యక్షురాలిగా సింగపాక అండాలు, ప్రధాన కార్యదర్శిగా బొబ్బిలి కవిత, ఉపాధ్యక్షురాలుగా దయ్యాల పద్మ, దేవి, సహాయ కార్యదర్శులుగా జిట్ట రజిత, నల్లగొండ రేణుక, కోశాధికారిగా పోకల అరుణ ఎన్నికయ్యారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కునూరు లింగమాంబ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. దీంతో ఆమెతో కలిసి ఉరుమడ్ల జెడ్పీహెచ్ఎస్‌లో చదువుకున్న 2003–04 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు, స్నేహితులు రూ.34 వేల నగదును మృతురాలి తల్లికి శుక్రవారం అందజేశారు. చెరుకు సైదులు, కొయ్యడి సత్యనారాయణ, బెలిజ అరుణ్, రాచమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓగోడు వాసికి డాక్టరేట్


డాక్టరేట్ అందుకుంటున్న సైదులుగౌడ్

నకిరేకల్ : మండలంలోని ఓగోడు గ్రామానికి చెందిన అబ్బగోని సైదులుగౌడ్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఇ.సుజాత పర్యవేక్షణలో అబ్బగోని సైదులుగౌడ్ ఫార్మాకాలాజికల్ స్క్రీనింగ్ ఆఫ్ కొక్యులస్ హిర్‌స్యూటస్ అండ్ క్యానికోక్టరీస్ క్టోరిబండ అంశంపై ఐదేళ్లపాటు చేసిన పరిశోధనకు ఓయూ డాక్టరేట్ ప్రకటించింది.

నేడు ప్రమాణ స్వీకారం

నకిరేకల్(శాలిగౌరారం): శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం జరుగనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మండలంలోని చిత్తలూరు గ్రామానికి చెందిన పాదూరి శంకర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా భైరవునిబండ గ్రామానికి చెందిన నరిగె నర్సింహతోపాటూ మరో 16 మంది డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకారోత్సవానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు.

కేటీఆర్‌ను కలిసిన చిరుమర్తి


కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పూరిగుడిసె దగ్ధం

మర్రిగూడ: మండలంలోని దామెరభీమనపల్లి గ్రామంలో పోసిరెడ్డి రాంరెడ్డికి చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు గురువారం దగ్ధమైంది. అందులోని నిత్యావసర సరుకులు, దుస్తులు, సామగ్రి, టీవీ పూర్తిగా దగ్ధమయ్యాయని, సుమారు రూ.1.50లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి


మునుగోడు : సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



నకిరేకల్ : సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

మునుగోడు: సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సావిత్రీబాయి జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి శుక్రవారం మునుగోడు అంబేడ్కర్ చౌరస్తాలో పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో బూడిద లింగయ్యయాదవ్, భీమనపల్లి సైదులు, పాల్వాయి జితేందర్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, పానుగంటి విజయ్, ఆనగంటి కృష్ణ, కైలాస్, జంగిలి నాగరాజు, యాదయ్య, అన్వర్ పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి శుక్రవారం స్థానిక గడియారం సెంటర్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, కేశబోయిన శంకర్‌ముదిరాజ్, కాసోజు విశ్వనాథం, కాశయ్యగౌడ్, కంది సూర్యనారాయణ, విజయ్‌కుమార్, రాములు, భిక్షమయ్య, సీతారాములు,పాల్గొన్నారు.

బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో..

సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్, ఎలిజాల వెంకటేశ్వర్లు, బోళ్ల నాగరాజు, వనం వెంకటేశ్వర్లు, రాము, అనిల్, రవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో..

కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాలడుగు నాగార్జున, గాదె నర్సింహ, రవీందర్, పరిపూర్ణచారి, యాదయ్య, మట్టయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు. అదే విధంగా ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. పాలడుగు ప్రభావతి, దెంపల్లి సరోజ, తుమ్మల పద్మ, అరుణ పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం బీసీ విద్యార్థి సంఘం కార్యాలయంలో నిర్వహించారు. బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్, రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, సతీష్, విజయ్‌చారి, రామన్న గౌడ్, శివ, అక్షిత, మమత, లక్ష్మి, సౌమ్య, సంధ్య, సౌజన్య, గౌతమి పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల ఆధ్వర్యంలో..

నల్లగొండ టౌన్: సావిత్రి బాయి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి సమగ్ర శిక్షా ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కృష్ణ, రాజు, మహేందర్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ఎంజీయూలో..

నల్లగొండ రూరల్ : మహాత్మాగాంధీ యూనివర్సిటీలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు మద్దిలేటి, ఎంవీఎన్ రెడ్డి, రమేష్, నర్సింహ, అనిత, సబీన, కళ్యాణి, ప్రేమ్‌సాగర్, వసంత, మాధురి, తిరుమల, రూప, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్ : మండల వ్యాప్తంగా సావిత్రిబాయి పూలే జయంతి శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా, గాజుల సుకన్య హెచ్ఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

వివిధ సంఘాల ఆధ్వర్యంలో..

నకిరేకల్‌లో బహుజన మహా సభ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో, అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వీవీఎం ఉద్దీపన పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఉద్దీపన ఫౌండేషన్ గౌరవ సలహాదారుడు ఆనంద్ , చెట్టుపల్లి కాశీరాం, గాజుల శ్రీనివాస్, లింగయ్య, వీరస్వామి, వెంకట్‌గౌడ్, కృష్ణ, ముస్కు రవీందర్, నాగమణి పాల్గొన్నారు.


నల్లగొండ టౌన్ : సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

నార్కట్‌పల్లి : సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఏపీ లింగోటం హైస్కూల్, నార్కట్‌పల్లిలోని కాకతీయ హైస్కూల్, యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శమంత కమణి, ఎచ్ఎంలు కాశయ్య, ముద్దం స్వప్న, నర్సింహ, అరుణ, నర్రా రవీందర్‌రెడ్డి, ఆదినారాయణ, నరేష్, మనిరాజ్, ఉప్సిబా పాల్గొన్నారు.

చిట్యాల: మండలవ్యాప్తంగా సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. చిట్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గ్యార శేఖర్ ఉపాధ్యాయినులను సత్కరించారు. హెచ్ఎంలు జి.మాధవి, శ్రీనివాసులు, కె.బుచ్చిరెడ్డి,జి. అంజయ్య తదితరులు జిట్ట సరోజ, పార్వతమ్మ, బొడ్డు లక్ష్మి, జ్యోతి, లలిత, స్వాతి, ప్రమీల, యాదమ్మ పాల్గొన్నారు.

మర్రిగూడ : సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి రాంరెడ్డిపల్లి, దామెర భీమనపల్లి, మర్రిగూడ, శివన్నగూడ పాఠశాలతోపాటు ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో


నల్లగొండ టౌన్: సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు


నల్లగొండ : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ చినమునయ్య పాల్గొన్నారు.

తిప్పర్తి : సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను తిప్పర్తి మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ నర్సింహనాయక్, ప్రధానోపాధ్యాయుడు అరుణశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనగల్: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి ఐద్వా మండల కార్యదర్శి సుల్తానా పూలమాల వేసి నివాళులర్పించారు. పాలకూరి యాదమ్మ, లక్ష్మమ్మ, పిచ్చమ్మ పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు యానాల నర్సిరెడ్డి, రాధాకృష్ణమాచార్యులు, కె.భిక్షమయ్య, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. కొమ్మనబోయిన సైదులు, గడుసు సుధీర్‌రెడ్డి, నూకల శ్రీధర్‌రెడ్డి, వెంకటాచారి, మధు రెడ్డి, తండు గిరి పాల్గొన్నారు.

నకిరేకల్(శాలిగౌరారం): సావిత్రీ బాయిపూలే జయంతి శాలిగౌరారంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గన్నపురెడ్డి లక్ష్మారెడ్డి, నోముల జనార్దన్ పాల్గొన్నారు.


చిట్యాల : ఏపూరు జెడ్పీహెచ్ఎస్‌లో..


నల్లగొండ రూరల్ : నివాళులర్పిస్తున్న విద్యార్థులు


మర్రిగూడ : ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు లచ్చిరాం


తిప్పర్తి బాలుర ఉన్నత పాఠశాలలో..


నార్కట్‌పల్లి : మహిళా ఉపాధ్యాయిలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


కనగల్‌లో..


కేతేపల్లిలో..


కట్టంగూర్‌లో..

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అలుగుపల్లి పాపిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఐరుగు శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్, కోశాధికారి నర్సిరెడ్డి, కొంపల్లి లింగయ్య, నరేందర్‌రెడ్డి, విజయ్‌కుమార్, రాజశేఖర్, సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మురళి, యాదయ్య పల్లపు సైదయ్య, మారయ్య విష్ణు, శ్రీనివాస్, పిండి వెంకట్‌రెడ్డి వెంకయ్య, సంతోష్, యాదయ్య పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ ప్రారంభం

నకిరేకల్ : మండలంలోని తాటికల్ శివారులో ఉన్న లయన్స్ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రయంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను శుక్రవారం డిస్ట్రిక్ పీఎంజీఎఫ్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు ప్రారంభించారు. ట్రస్ట్ అధ్యక్షుడు ఎన్.రాంమోహన్‌రావు, క్లబ్ అధ్యక్షుడు బిచేనేపల్లి ప్రకాష్‌రావు, యానాల మోహన్‌రెడ్డి, సోమిరెడ్డి, కృష్ణారెడ్డి, సోమ కృష్ణమూర్తి, ప్రభాకర్‌రావు, ఆంజనేయులు, యాదగిరిరెడ్డి, రాంరెడ్డి, రాములు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

కనగల్: విద్యుత్ శాఖ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి అన్నారు. శుక్రవారం విద్యుత్ అధికారులతో పోలీస్‌స్టేషన్ ఎస్ఐ సమావేశం నిర్వహించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు, ప్రజా ఫిర్యాదుల, సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించాలని సూచించారు.

బీజేపీ అభిప్రాయ సేకరణ

కేతేపల్లి: గ్రామస్థాయిలో బీజేపీ బలోపేతానికి బూత్ అధ్యక్షులు, క్రియాశీలక సభ్యులు బాధ్యతతో పని చేయాలని బీజేపీ ఎన్నికల పరిశీలకుడు, జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో బీజేపీ మండల నూతన అధ్యక్షుడి ఎన్నిక కోసం అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణుల నుంచి సేకరించిన అభిప్రాయాలను జిల్లా నాయకులకు పంపించనున్నట్లు చెప్పారు. బీజేపీ మండల అధ్యక్షుడు రాచకొండ గోపి, చెరుకు రోషయ్య, ఎ.అనిత, రాచకొండ శ్రీనివాస్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

నకిరేకల్ : జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడెం రోడ్డులో ఉన్న ప్రభుత్వ డైట్ కళాశాలలో శనివారం ఉదయం 10 గంటలకు సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుల ఫోరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఫోరం జిల్లా అధ్యక్షుడు నల్ల మేకల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కోటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కొనసాగుతున్న హమాలీ కార్మికుల సమ్మె

నల్లగొండ టౌన్: పెంచిన హమాలీ రేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా మూడో రోజు సివిల్ సప్లయ్ ఆఫీసు ఎదుట హమాలీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ హమాలీ కార్మికుల సమ్మె వల్ల అంగన్‌వాడీ పాఠశాలలు, వసతి గృహ విద్యార్థులు బియ్యం అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కెఎస్ రెడ్డి, దోనకొండ వెంకటేశ్వర్లు, జానయ్య, యాదయ్య, నాగరాజు, బుచ్చయ్య, జానీ, సైదులు, శివ పాల్గొన్నారు.

పెంచిన హమాలీ రేట్ల జీఓ విడుదల చేయాలి

చండూరు : సివిల్ సప్లయ్ అధికారులకు యూనియన్ నాయకులకు అక్టోబర్ నెలలో చర్చలు జరిగినా నేటికి పెరిగిన రేట్ల జీఓ విడుదల చేయకుండా అధికారులు తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం చండూర్‌లో సివిల్ సప్లయ్ గోదాం పాయింట్ వద్ద హమాలీ కార్మికులు


నల్లగొండ టౌన్: సమ్మె చేస్తున్న సివిల్ సప్లయ్ హమాలీలు

చేస్తున్న 3వ రోజు సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెరిగిన రేట్ల జీఓ విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి దోనకొండ వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న, కుక్కల నాగరాజు, పగిడిమర్రి రవి,గంట కంపు ధర్మతేజ, రాజు, సురేష్, కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలి

చిట్యాల: మున్సిపాలిటీ పరిధి శివనేనిగూడెం(ఒకటో వార్డు)లోని సర్వే నంబర్ 34లో 14 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమిని ఆ వార్డులో అర్హులైన పేదలకు పంచాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. శివనేనిగూడెంలోని 34వ సర్వే నంబరులో గల ప్రభుత్వ భూమిని శుక్రవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 34 సర్వే నంబర్‌లో నాలుగు ఎకరాల భూమికి గతంలో పేదలకు పట్టాలిచ్చారని, మిగిలిన పద్నాలుగు ఎకరాల ఇరవై గుంటల భూమి అక్రమణకు గురికాకుండా అర్హులైన పేదలకు పంపిణీ చేయాలన్నారు. సీపీఎం మండల కమిటీ సభ్యుడు బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, గ్రామశాఖ కార్యదర్శి పాలమాకుల అర్జున్, చొప్పరి లింగయ్య, రుద్రవరం మహేష్, నాగిళ్ల స్వామి, నర్సింహ, మల్లయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా


మర్రిగూడ : విద్యార్థినులతో కలిసి నేలపై కూర్చున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి


నాంపల్లి ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వెళ్లే రహదారులను అభివృద్ధి చేసి మునుగోడును రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో ఆర్అండ్‌బీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న రోడ్ల పనుల్లో ఎలాంటి నాణ్యత లోపం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు చేయించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఈఈ శ్రీధర్‌రెడ్డి, డీఈ సుధాకర్ రెడ్డి, ఏఈలు శిరీష్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో సమస్యలు పరిష్కరిస్తాం..

మర్రిగూడ : నియోజకవర్గంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలోని కేజీబీవీని ఆయన సందర్శించి తరగతి గదులు, డార్మెటరీ హాస్టళ్లను పరిశీలించారు. విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గదులు, డార్మెటరీ హాళ్లు సరిపోవడం లేదని, డ్రైయినేజీ, విద్యుత్ సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి విద్యార్థులు తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అదే విధంగా కేజీబీవీ అధ్యాపకుల సమ్మెను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు. ఇటీవల ప్రభుత్వం పెంచిన కాస్మోటిక్ చార్జీలు కేజీబీవీలకు రావడం లేదని తెలుపగా.. కేజీబీవీ విద్యార్థులకు సైతం అందేలా చూస్తానన్నారు. ఇదే పాఠశాలలో విద్యనభ్యసించి కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన శిరీషను ఎమ్మెల్యే అభినందించారు. అంతకుముందు సావిత్రీ బాయిపూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్, డీసీహెచ్ఎస్ మాతృ, సూపరింటెండెంట్ శంకర్‌నాయక్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, పాల్వాయి అనిల్‌రెడ్డి, పాశం సురేందర్‌రెడ్డి, మేతరి యాదయ్య, బీమానాయక్, బాలయ్య, మేకల జగన్మోహన్‌రెడ్డి, నరసింహగౌడ్, అల్వాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, వెంకటేష్‌యాదవ్, శ్రీనివాస్, యాదయ్య, శంకర్ పాల్గొన్నారు.

వైద్యులు సమయపాలన పాటించాలి

నాంపల్లి: వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ దేవ్‌సింగ్, ఎంపీడీఓ స్వర్ణకుమారి, వైద్యాధికారి ఇస్రాత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పూల వెంకటయ్య, రఘుపతిరెడ్డి, పానుగంటి వెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

చిట్యాల: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఈఎల్‌టీఏ) ఆధ్వర్యంలో చిట్యాల మండల స్థాయిలో ఇంగ్లిష్ ఒలింపియాడ్ ప్రతిభ పరీక్షను శుక్రవారం నిర్వహించారు. అనంతరం పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. హెచ్ఎంలు మాధవి, వెంకట్‌రెడ్డి, ఇంగ్లిష్ ఉపాధ్యాయులు ఆనంద్, వెంకట్రావ్, లతీఫ్, లచ్చిరెడ్డి, కవిత, మంజుల పాల్గొన్నారు.

తిప్పర్తి : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8,9వ తరగతి విద్యార్థులకు మండల స్థాయిలో ఆంగ్ల భాషా నైపుణ్య పోటీలను శుక్రవారం తిప్పర్తిలో ఎల్టా, ఎస్సీఈఆర్టీ, భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ఈ పోటీల్లో తిప్పర్తి బాలుర ఉన్నత పాఠశాల, మామిడాల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మండల కేంద్రంలో ఎంఈఓ నర్సింహనాయక్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎల్టా డివిజన్ ఇన్‌చార్జ్ నూనె విష్ణు, దామోదర్‌రెడ్డి, బైరం శ్రీనివాస్, ఆంగ్ల ఉపాధ్యాయులు షకీలాభాను, జ్యోతిర్మయి, బ్రహ్మచారి పాల్గొన్నారు.


నల్లగొండలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు


నృత్యం చేస్తున్న విద్యార్థినులు


జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, కలెక్టర్

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పంపిణీ చేయాలి

నార్కట్‌పల్లి : కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను జనవరి 30 లోపు అర్హులైన పేదలకు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం బ్రాహ్మణ వెల్లంల, ఔరవాణి గ్రామాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లంలలో 150 ఇళ్లు, ఔరవాణిలో 80 ఇళ్లు రెండు సంవత్సరాలుగా వృథాగా ఉన్నాయని పేర్కొన్నారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పుచ్చకాయల నర్సిరెడ్డి, మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, చెరుకు పెద్దులు, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, రవి, సైదులు, మహేశ్వరం, సత్యం, నాగచారి, నరసింహ, రామలింగం, లింగయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని అయిటిపాముల గ్రామ పరిధిలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులను పూర్తి చేసి అర్హులైన పేదలకు అందించాలని సీపీఎం


డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలిస్తున్న నాయకులు

జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సీపీఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికీ పనులు పూర్తి కాకపోవడంతో చెట్లు మొలవడంతో డబుల్ బెడ్ రూం ఇళ్లు శిథిలావస్థకు చేరుకుంటున్నాయని అన్నారు. మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, గంజి మురళి, ఇటికాల సురేందర్, రామస్వామి, రవీంద్రచారి, శ్రీను ఆంజనేయులు పాల్గొన్నారు.

సేవా దృక్పథం అలవర్చుకోవాలి

నల్లగొండ: ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ స్టాండింగ్ కౌన్సిల్ ఎస్.రాగా సందేశ్ అన్నారు. శుక్రవారం నల్లగొండలోని రెడ్‌క్రాస్ భవన్‌ను ఆయన సందర్శించి సంస్థ చేపడుతున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ తాను ఇప్పటివరకు 25 సార్లు రక్తదానం చేశానని, డెంగీ రోగులకు ప్లేట్లెట్స్ ఇచ్చానని తెలిపారు. నల్లగొండ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నేతి


రక్తదానం చేస్తున్న రాగా సందేశ్

విప్లవ కుమార్, శివసాయి, డాక్టర్ జీవీ రాములు, సద్దాం హుస్సేన్, కత్తుల గిరి, ప్రదీప్ రెడ్డి, నిర్మల, మురళికృష్ణ, హజ్మత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

నల్లగొండ: లెప్రసీ రోగులకు, పేదలకు అండగా ఉండేందుకు గ్రేస్ సర్వీస్ సొసైటీ చేపట్టిన కార్యక్రమం అభినందనీయమని అదనపు ఎస్పీ రాములు నాయక్ అన్నారు. క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా ఖమ్మం జిల్లాకు చెందిన గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం పేదలకు నిత్యావసర సరుకులు, బియ్యం, దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సమాజంలో వివిధ రకాల రుగ్మతలతో బాధపడుతున్న వారికి పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ చైర్మన్ బిషప్ జాకబ్,


బియ్యం, దుస్తులు, సరుకులు పంపిణీ చేస్తున్న అదనపు ఎస్పీ రాములునాయక్

పాల్, రమేష్, గ్రేస్ ప్రిన్సిపాల్ శ్రవణ్, వజ్జ రమేష్, సిస్టర్ అంబిక, క్రిస్టోఫర్, నతానియల్, ఆశయ్య, ప్రవీణ్ కుమార్, శౌరయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.